# సమర్పణ

ఈ టీచర్స్ గైడునందు పాఠాన్ని మంచిగా నిర్వహించడం మంచి ప్రయత్నంతోనూ అభ్యాసంతోనూ సాధ్యపడుతుంది . క్లుప్తంగాను, ఆసక్తి జనకంగాను, గ్రహించగలుగునట్లు గాను, ఒప్పించే విధానంలోను పాఠాన్ని పరిచయం చేయడం ఉపాధ్యాయుని ముఖ్యమైన గురియై ఉంది. వ్యర్థ చలనం విసుగు పుట్టించవచ్చు. అందువల్ల ఒక స్టడీని కండక్ట్ చేసేటప్పుడు ఉపదేశకుడు తన సమయాన్ని తెలివిగా ఉపయోగించాలి

పాఠం చెప్పేటప్పుడు, ఈ క్రింది సంగతులను ఆలోచించాలి:

**ఏర్పాట్లు**

పాఠం చెప్పడానికి గాని, చెప్పినదానిని అంగీకరించడానికి గాని భౌతికంగా చేసే ఏర్పాట్లు ముఖ్యమైనవి. స్థలం ముఖ్యమైనదే. ఉపదేశకుడు - నేర్చుకునేవానిని అతి సమీపంగా మాత్రమే కాదు, అతి దూరంగా కూడా కూర్చోకుండా చూచుకోవాలి. అతి సమీపంగా కూర్చుంటే నేర్చుకునేవాడు కొంత జాగాకోసం వెదకవచ్చు, చాల దూరంగా ఉంటే దూరం చేయబడినట్టు అతడు ఫీలైపోవచ్చు, ఆ విధంగా విరుద్ధమైన లేక అనంగీకారమైన వాతావరణం సృజించినట్టౌతుంది.

వీలుంటే వినేవాని నేర్చుకునేవాని ప్రక్కనే ఒక టేబుల్ వద్దగాని లేక నేర్చుకునేవానికి సమీపంగా ఒక కుర్చీలో గాని ఉపాధ్యాయుడు కూర్చోవాలి. ఈలాటి ఏర్పాటువలన అటు నేర్పించేవాడు, యిటు నేర్చుకునేవాడు ఒకే స్టడీ షీటును ఉపయోగించి స్టడీ చేయవచ్చు; అవసరమైతే ఒకే బైబిలును కూడా వినియోగించుకోవచ్చు. ఉపాధ్యాయుడు కుడిచేయి వినియోగించేవాడైయుంటే, అతడు కుడివైపున కూర్చోవాలి, ఒకవేళ అతడు ఎడమ చేతి వాటపువాడైతే అతడు ఎడమవైపుననే కూర్చోవాలి. ఇలా ఉంటే రాసేటప్పుడు బోధకుని చెయ్యి అడ్డు లేకుండ విద్యార్థి సులభముగా దాన్ని చూడగలడు.

**మూల వస్తువులు**

ఈ టీచర్స్ గైడులోని పాఠాలకోసం, ఉపదేశకునికి ఒక స్టడీ షీటు, ఒక బైబిలు, ఒక పెన్ అవసరమై ఉంటాయి. ప్రామాణిక తర్జుమాగల ఒక బైబిలును ఉపదేశకుడు కలిగియుండాలి. వేరు విధమైన తర్జుమా ఉపయోగించినట్టయితే, స్టడీ షీట్‌లో లేక ఖాళీలలో పూరింపబడే పదాల్లో కొద్దిమార్పు అవసరం కావచ్చు. పెద్ద అచ్చుగల బైబిలు అనేక సందర్భాలలో సహాయకారిగా ఉండవచ్చు, విద్యార్థి వద్ద ప్రామాణిక తర్జుమా లేకుంటే, లేదా అతడు సరిగా చదువలేకపోతే, లేఖనాలను కనుగొనడంలో కష్టపడేవాడైతే, విద్యార్థి - ఉపాధ్యాయుడు ఒకే బైబిలుతో పని చేయవచ్చు. విద్యార్థికి బైబిలు బాగా తెలియనట్టయితే, ఇందువల్ల లేఖన భాగాలను కనుగొనడానికి ఎక్కువ కాలం అవసరం

అయితే, పాఠం సరళంగా సాగలేకపోవచ్చు దానితో పాఠం ప్రాబల్యం కోల్పోతుంది.

కొన్నిసార్లు ఉపాధ్యాయునికి ప్రత్యేకంగా రాయడానికి మరొక పేపరు అవసరం కావచ్చు; అయినా, ఉపాధ్యాయుడు స్టడీ షీటును ఉపయోగించుతున్నట్టయితే, ఆ షీటు వెనుక అతడు వ్రాయవచ్చు. అలా చేయడంవలన నోట్సుయావత్తు మరియు డ్రాయింగ్ అన్నీ విద్యార్థికి ఒకే చోట ఉంటాయి

**పాఠాన్ని నిర్వహించడం**

పాఠాన్ని పరిచయపరచడానికి ముందు, ఉపాధ్యాయుడు నేర్చుకునేవాడిని సందర్శించగోరవచ్చు. ఇది కొద్ది సమయంలో అర్థసహితంగా జరగాలి. ఈ సమయంలో ఉపాధ్యాయుడు తన విద్యార్థిని అర్థం చేసికోవచ్చు, అతనితో మంచి స్నేహ సంబంధాన్ని పెంచుకోవచ్చు.

మొదటిగా, ఉపాధ్యాయుడు పాఠాన్ని పరిచయం చేస్తాడు. ఈ సమయంలో, తరువాత వచ్చే పాఠంకొరకు ఉపాధ్యాయుడు విద్యార్థిని సిద్ధపరచుతాడు.

రెండవదిగా, పాఠాన్ని పరిచయం చేసిన తరువాత, ఉపాధ్యాయుడు పాఠంలోని ప్రతి భాగాన్ని వివరిస్తాడు. ప్రతి భాగాన్ని ఉపాధ్యాయుడు పరిచయం చేస్తూ, ప్రతి భాగాన్ని చూపుతూ, సంగ్రహంగా చెప్పుతాడు. ఆ పాఠమంతటిని ముగించిన తరువాత, ఆ పాఠంలో ఉన్నదంతా విద్యార్థి గ్రహించేటట్లు, ఉపాధ్యాయుడు పాఠాన్ని రివ్యూ చేస్తాడు.

మూడవదిగా, ఆ స్టడీ సమయంలో నేర్చుకున్నదంతా క్లుప్తంగా చెప్పుతూ, దాని సారాంశాన్నంతా చెప్పి ఉపాధ్యాయుడు ముగిస్తాడు. విద్యార్థి తాను చెప్పిన దాన్నంతా అంగీకరించినట్టు ఆశిస్తూ తగిన నిర్ణయాలను ఉపసంహారంలో ఉపాధ్యాయుడు చూపిస్తాడు.

చివరిగా, ఉపాధ్యాయుడు విద్యార్థినుండి ప్రత్యుత్తరాన్ని వెదకుతాడు, అలాటి ప్రత్యుత్తరం పాఠంలో సూచింపబడియుంటే.

టీచర్స్ గైడులో పాఠాన్ని ముందు పెడుతున్నప్పుడు, ప్రతి లేఖన భాగాన్ని చదువక ముందు, ఖాళీలలోనికి సరిపోయే పదాలమీద దృష్టి నిలిపేటట్టు విద్యార్థికి సాయం, చేసే ప్రశ్నలను ఉపాధ్యాయుడడుగుతూ ఉండాలి. ఎక్కడ వ్రాయాలి, ఏమి వ్రాయాలి, మరియు కొన్ని సార్లయితే, పదాలు తప్పులు పోకుండ వ్రాయడం విద్యార్థికి కష్టం గనుక, స్టడీ షీటులోని ఖాళీలను ఉపాధ్యాయుడే పూర్తి చేయవలసియుంటుంది.

స్టడీ షీటులోని ఖాళీలను ఉపాధ్యాయుడు పూర్తి చేయడంలో ఉండే అధికమైన మేలు ఏమంటే, స్టడీ షీటు అతని స్వాధీనంలో ఉంటుంది. ఆ కారణాన్నిబట్టి నిరాటంకంగా ఆ స్టడీ షీటు వెనుక భాగంలో అతడు వ్రాయగలుగుతాడు లేక గీయగలుగుతాడు.

సూచిస్తున్న ప్రతి లేఖన భాగాన్ని చదువమని విద్యార్థిని అడగాలి. తన విద్యార్థి ఎంత బాగా చదువగలడో తెలిసికోడానికది ఉపాధ్యాయునికి సహాయపడుతుంది మరియు అతడు ఆ భాగాన్ని సరిగా చదువగలిగినట్లయితే, బైబిలును జాగ్రత్తగా చదవాలనే విషయాన్ని విద్యార్థి మనస్సులో నాటవచ్చు. అంతేగాక, బైబిలు ఏమి చెప్పుతుందో దాని ప్రభావాన్ని కూడా అతని మనస్సులో నాటవచ్చు.

ఖాళీలలో సరిపడే సమాధానాలను విద్యార్థియే కనుగొనునట్లు ఉపాధ్యాయుడు అతని ప్రోత్సహించాలి. ఇలాగున, పాఠం పూర్తియైనప్పుడు, "నేను చెప్పింది యిదేనా? లేక బైబిలు బోధించేది యిదేనా? నేను చెప్పేది మాత్రమే యిదైతే, దాన్ని నిరాకరించు, కాని బైబిలు చెప్పేది యిదే అయితే, అప్పుడు దానిని అంగీకరించు."

విద్యార్థి నేర్చుకునే వేగానికి అనుగుణంగా ఉపాధ్యాయుడు పోవాలి. అతి వేగంగా వెళ్తే విద్యార్థిని పోగొట్టుకోవచ్చు, అతి నెమ్మదిగా వెళ్తే చదువు విసుగుగా ఉండవచ్చు.

మరోపాఠాన్ని ఆరంభించే ముందు ప్రతి అంశం విద్యార్థికి అర్థమయిందా లేదా అని తెలుసుకోవాలి.

విద్యార్థి ప్రశ్న అడిగాడనుకో, ఉపాధ్యాయునికి జవాబు తెలియకపోయినట్లయితే, ఆ ప్రశ్నను చదవడానికి తనకు కొంత సమయం కావాలని అడిగి, తరువాత మరో సమయంలో అతడు దానిని విద్యార్థితో చదవాలి. విద్యార్థి ఒక ప్రశ్న అడిగినా లేక పాఠానికి సంబంధంలేని అంశాన్ని తీసుకొచ్చినా, దానికి వెంటనే జవాబు దొరక్కపోతే సంబంధంలేని ఆ అంశాన్ని తరువాత మరో సమయంలో చదవడానికి ఉపాధ్యాయుడు అనుమతి తీసుకోవాలి.

పాఠం నిరూపించబడిన తరువాత ప్రదర్శింపబడిన తరువాత మరియు తాను పరిచయపరచిన దానిమీద ఉపాధ్యాయుడు ప్రతి ఫలించు సమయాన్ని తీసికొని, "సిద్ధపాటు" అనే పాఠంలో తెలియజేసిన మౌల్యాన్ని గురించి ఎనిమిది ప్రశ్నలను అతడు ఆలోచించ వలసి ఉంటుంది. తన పాఠాన్ని ప్రదర్శించడంలో ఎంత బాగా దాన్ని ఉపయోగించాడో అతడు లెక్క చూచుకోవాలి.